61-304

# ఆకట్టుకున్న అప్సరసల ఇంద్రసభ

విశాఖపట్నం, జనవరి 2 (స్టాట్‌మ్యాన్-కల్చరల్): జాతీయ చేనేత వస్త్ర పరిశ్రమ ప్రారంభం తదనంతరం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం వేదికపై కూచిపూడి కళాక్షేత్ర వారి నృత్యప్రదర్శన సోమవారం సాయంత్రం ఏర్పాటుచేశారు.

'అప్సరసల' ఇంద్రసభలోని అప్సరసల నృత్యపటిమ కన్నులకు కట్టినట్టుగా నర్తించి మెప్పించారు. క్రిష్ణమానస, హేమాశిల్ప, చైతన్య, విద్య, జయజయస్వామి అంశాన్ని మానస, హేమాశిల్ప, చైతన్య చేయగా, భామాకలాపంలోని సత్యభామ వయ్యారాన్ని నీలిమ చక్కగా అభినయించింది. సొగసుగా మృదంగ తాళమాల్, ఒకపరి కొకపరి, సారసముఖి, ఓంకార మంగళం తదితర అంశాలను ప్రశంసనీయంగా ప్రదర్శించారు.

కళాక్షేత్ర ప్రిన్సిపాల్ శ్రీమతి బాలాకొండల రావు (నట్టువాంగం), వరహాలు (గాత్రం), సత్యవిశాల్ (వయొలిన్), కాంతీలాల్ (మృదంగం), అచ్యుతరావు (ఫ్లూట్), నారాయణమూర్తి (వీణ), భరణి (మేకప్) సహకరించారు.